# శ్రీ వినాయక వ్రతకల్పము



# వినాయకచవితి వ్రత విధానం ...



వినాయక చవితి రోజు ప్రాతఃకాలమే లేచి ఇంటిని శుభ్రం చేసుకుని, నీళ్ళతో కడగాలి. తరువాత ఇంటిలోని సభ్యులందరూ తలంటుకుని స్నానం చేసి, ఉతికిన బట్టలు ధరించాలి. గుమ్మాలను మామిడాకులతొ అలంకరించుకోవాలి. వ్రతం చేయాలనుకునే ప్రదేశంలో పీట వేసి, పసుపుతో విఘ్నేశ్వరుని చేసి, తమలపాకుల చివర తూర్పు వైపుకుగానీ, ఉత్తరం వైపుకు గానీ ఉంచుకోవాలి. ఒక పళ్ళెంలో బియ్యం పోసుకుని వాటిపై తమలపాకులను పెట్టుకోవాలి. అగరవత్తులు వెలిగించి దీపారాధన చేసిన తరువాత ...

ఓం దేవీంవాచ మజనయంత దేవాస్తాం విశ్వరూపాః పశవో వదంతి

సానో మంద్రేష మూర్జం దుహానాధే నుర్వాగాస్మానుప సుష్టుతైతు

అయం ముహూర్తస్సుముహూర్తోస్తు

**శ్లోకం: య శ్శివో నామరూపాభ్యాం యా దేవీ సర్వమంగళా**

**తయో స్సంస్మరణా త్పుంసాం సర్వతో జయమంగళం** అని చదవాలి.

పీటపై వినాయకుడి విగ్రహాన్ని ఉంచుకుని. పాలవెల్లికి పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి, దాన్ని విఘ్నేశ్వరుని తలపై వచ్చేలా తాళ్ళు కట్టి పైన కట్టుకోవాలి. పాలవెల్లిపై పత్రి వేసుకుని పాలవెల్లి నలువైపులా మొక్కజొన్న పొత్తులను కట్టుకుని, పళ్ళతో అలంకరించుకోవాలి. వినాయకుడికి ఉండ్రాళ్ళు, కుడుములు, గారెలు, పాయసం మొదలైన పిండివంటలు చేసుకుని దగ్గర పెట్టుకోవాలి. వినాయకుడి ప్రతిమ ఎదురుగా పీటపై కొన్ని బియ్యం పోసుకుని దానిపై రాగి, వెండి లేదా మట్టి పాత్రకు పసుపు రాసి, పాత్రపై జాకెట్టు గుడ్డ వేసి, మామిడాకులు కొన్ని ఉంచి దానిపై కొబ్బరికాయ ఉంచి కలశం ఏర్పాటు చేసుకోవాలి.

## పూజకు కావలసిన పూజాసామాగ్రి ...

పసుపు, కుంకుమ, గంధం, అగరవత్తులు, కర్పూరం, తమలపాకులు, వక్కలు, పూలు, పూల దండలు, అరటిపండ్లు, కొబ్బరికాయలు, బెల్లం లేదా చక్కెర, పంచామృతం, తోరం, కుందులు, నెయ్యి, నూనె, దీపారాధనకు వత్తులు, 21 రకాల ఆకులు (పత్రి), ఒక గ్లాసులో చెంచా లేదా ఉద్ధరిణ, పళ్ళెం పెట్టుకోవాలి (ఆచమనం చేయడానికి). మూడు తమలపాకులు, రెండు వక్కలు, రెండు పళ్ళు, దక్షిణ ఉంచుకోవాలి. ఆచమనం చేసిన తరువాత చేతులు తుడుచుకోవడానికి ఒక తువ్వాలు. పూజ చేసేవాళ్ళు బొట్టు పెట్టుకుని పీటపై కూర్చోవాలి.

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం!
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే!!

అయం ముహూర్తః సుముహూర్తోస్తు

తదేవలగ్నం సుదినం తదేవ

తారాబలం చంద్రబలం తదేవ

విద్యాబలం తదేవ

లక్ష్మీపతేతేంఘ్రియుగం స్మరామి

యశ్శివోనామరోపాభ్యాం యాదేవీ సర్వమంగళా

తయో స్సంస్మరణాత్పుంసాం సర్వతో జయమంగళమ్

అని చదువుతూ పీటమీద తూర్పుముఖంగా కూర్చోవాలి. పసుపుతో చేసిన వినాయకుడికి కుంకుమబొట్టు పెట్టి అక్షింతలు చల్లి నమస్కరించాలి.

## ప్రార్థన :

సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః

లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః

ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః

వక్రతుండ శ్శూర్పకర్ణో, హేరంబః స్కంద పూర్వజః

అని చదివి పసుపు గణపతి దగ్గర తాంబూలాలు ఉంచాలి. అక్షితలు తీసుకుని పసుపు గణపతిపై వేసి నమస్కరిస్తూ ... సుమూహుర్త కాలే సూర్యాదీనాం నవానాం గ్రహాణాం అనుకూల్య ఫలసిద్ధిరస్తూ అని చెప్పాలి.

## ఆచమనం ...

ఆచమ్యా ఓం కేశవాయస్వాహా (స్త్రీలయితే కేశవాయనమః అనాలి)

ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా అని చదువుతూ ఉద్దరిణతో కుడి అరచేతిలో నీరు పోసుకుని త్రాగిన తరువాత మళ్ళీ నీళ్ళు తీసుకుని కుడిచేతిని కడుక్కోవాలి. ఇలా మూడుసార్లు ఆచమనం చేయాలి.

ఓం గోవిందాయ నమః, ఓం విష్ణవే నమః, ఓం మధుసూదనాయ నమః,

ఓం త్రివిక్రమాయ నమః, ఓం వామనాయ నమః, ఓం శ్రీధరాయ నమః,

ఓం హృషీకేశాయ నమః, ఓం పద్మనాభాయ నమః, ఓం దామోదరాయ నమః,

ఓం సంకర్షణాయ నమః ఓం వాసుదేవాయ నమః, ఓం ప్రద్యుమ్నాయ నమః,

ఓం అనిరుద్ధాయ నమః, ఓం పురుషోత్తమాయ నమః, ఓం అధోక్షజాయ నమః,

ఓం నారసింహాయ నమః, ఓం అచ్యుతాయ నమః, ఓం జనార్ధనాయ నమః,

ఓం ఉపేంద్రాయ నమః, ఓం హరయే నమః, ఓం శ్రీకృష్ణాయ నమః

**భూతోచ్ఛాటన ..** ఉత్తిష్టంతు భూతపిశాచాః ఏతే భూమిభారకాః

ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే అని చదివి ...

అక్షతలు వాసన చూసి, భార్య ఎడమచేతి పక్కనుంచి వెనక్కు వదలాలి. మిగతా వాళ్ళు కుడిచేతి పక్కనుంచి వెనక్కు వదలాలి. తరువాత ప్రాణాయామం చేయాలి.

## దీపారాధన ...

దీపం వెలిగించి, పూలు, అక్షితలు వేసి నమస్కారం చేయాలి. (ఈ క్రింది మంత్రాలు చదువుతూ పూలు, అక్షితలు పసుపు గణపతిపై వేయాలి)

ఓం లక్ష్మీనారాయణాభ్యాం నమః, ఓం ఉమామహేశ్వరాభ్యాం నమః,

ఓం వాణీహిరణ్యగర్భాభ్యాం నమః, ఓం సీతారామాభ్యాం నమః,

సర్వేభ్యో మహాజనేభ్యో బ్రాహ్మణేభ్యో నమోనమః.

## సంకల్పం ...

ఓం మమోపాత్త సమస్త దురతక్షయద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభాభ్యాం, శుభే శోభనసే అభ్యుదయ ముహూర్తే, శ్రీ మహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య, అద్యబ్రాహ్మణః, ద్వితీయపరార్ధే, శ్వేతవరాహకల్పే వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే భరతఖండే, మేరో ర్ధక్షిణ దిగ్భాగే, శ్రీశైలస్య (తెలంగాణవాళ్ళు వాయువ్య ప్రదేశే అని, రాయలసీమవాళ్ళు ఆగ్నేయ ప్రదేశే అని, కోస్తాంధ్ర వాళ్ళు ఈశాన్య ప్రదేశే అని చదవుకోవాలి) ప్రదేశే, శోభన గృహే, సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర గురుచరణ సన్నిదౌ, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన స్వస్తిశ్రీ మన్మథనామ సంవత్సరే, దక్షిణాయనే, వర్ష ఋతౌ, భాద్రపదమాసే శుక్లపక్షే చతుర్థ్యాం తిథౌ గురువాసరే ... శుభనక్షత్రే శుభయోగే శుభకరణ ఏవం గుణవిశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్ ... (పేరు) గోత్రోద్భవ (గోత్రం చెప్పుకోవాలి) ... నామధేయస్య, ధర్మపత్నీసమేతః, (భార్యపేరుతో మీ పేరు కలిపి చెప్పుకోవాలి) మమ సకుటుంబస్య, క్షేమ, స్థైర్య విజయ అభయాయురారోగ్యైశ్వర్యాభి వృద్యర్థం, ధర్మార్థ మోక్ష చతుర్విధ ఫల పురుషార్థసిధ్యర్థం, పుత్రపౌత్రాభి వృద్ధ్యర్థం, సర్వాభీష్ట సిద్దార్థం, లోకకళ్యాణార్థం శ్రీవిఘ్నేశ్వర పూజాం కరిష్యే.

## కలశ పూజ

ఆదౌ నిర్విఘ్న పరిసమాప్త్యర్థం, శ్రీవిఘ్నేశ్వర పూజాం కరిష్యే. అని చెప్పి అక్షతలు నీళ్ళు వదలాలి. కలశానికి గంధం, కుంకుమతో బొట్టుపెట్టాలి. కలశంలో గంధం, పువ్వులు, అక్షతలు వేయాలి.

## దేవతీర్థాద్యావహనము

కలశస్య ముఖే విష్ణు: కంఠే రుద్ర సమాశ్రితః

మూలో తత్రస్థితో బ్రహ్మ మధ్యే మాతృగణాః స్మృతాః

కుక్షౌతుసాగరాః సర్వ సప్తద్వీపా వసుంధరా

ఋగ్వేదోథయజుర్వేదః సామవేదోహ్యధర్వణః

అంగైశ్చసహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః

కలశంలోని నీటిని తమలపాకుతో కలుపుతూ ...

గంగేచ యమునేకృష్ణే గోదావరి సరస్వతి

నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు !!

కలశోదకేన పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య

ఏవమాత్మానంచ  సంప్రోక్ష్య

తమలపాకుతో కలశంలోని నీటిని పూజాద్రవ్యాల మీదా, దేవుడిమీద, తమమీద కొద్దిగా చిలకరించుకోవాలి.

**ఓం శ్రీ మహాగణాధిపతయే నమోనమః ప్రాణప్రతిష్ఠాపన మొహూర్తః సుముహోర్తోస్తు ..**
అని గణపతి విగ్రహంపై అక్షతలు వేయాలి.

స్థిరోభవ వరదోభవ సుముఖోభవ సుప్రసన్నోభవ స్థిరాసనం కురు అని అక్షితలు వేసి నమస్కారం చేయాలి.

పువ్వులు రెండు చేతుల్లోకి తీసుకుని ...

**గణానాంత్వా గణపతిగ్ం హవామహే, కవిం కవీనా ముపమశ్రవస్తమమ్**
**జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత అనశ్శృ ణ్వన్నూతిభిస్సీద సాదనమ్!!**

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి ధ్యానం సమర్పయామి.
ఆవాహయామి ఆసనం సమర్పయామి నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి
పాదయో: పాద్యం సమర్పయామి ... హస్తయో: అర్ఘ్యం సమర్పయామి
ముఖే శుద్ధాచమనీయం సమర్పయామి

## ఉపచారికస్నానం ..

కొబ్బరికాయ కొట్టి ఆ నీళ్ళు కొద్దిగా గణపతిమీద చల్లాలి.

శ్రీ మహాగణాధిపతయే నమః స్నానం సమర్పయామి
స్నానాంతరం శుద్ధాచమనీయం సమర్పయామి
శ్రీ మహాగానాదిపర్తయే నమః వస్త్రం సమర్పయామి
శ్రీ మహాగణాధిపతయే నమః యజ్ఞోపవీతం సమర్పయామి,
శ్రీ మహాగణాధిపతయే నమః శ్రీగంధాన్ ధారయామి,
శ్రీ మహాగణాధిపతయే నమః పుష్పై: పూజయామి
శ్రీ మహాగణాధిపతయే నమః నానావిధ పరిమళ పత్రపుష్పాక్షతాన్ సమర్పయామి
శ్రీ మహాగణాధిపతయే నమః దూపమాఘ్రాపయామి (ధూపం చూపించాలి)
శ్రీ మహాగణాధిపతయే నమః దీపం దర్శయామి (దీపం చూపించాలి)
ధూపదీపానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి

శ్రీ మహాగణాధిపతయే నమః తాంబూలం సమర్పయామి

శ్రీ మహాగణాధిపతయే నమః నీరాజనం సమర్పయామి

(హారతి ఇచ్చి కళ్ళకు అద్దుకోవాలి)

**తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి తన్నోదంతి: ప్రచోదయాత్**

**శ్రీ మహాగణాధిపతయే నమః ... మంత్రపుష్పం సమర్పయామి**

శ్రీ మహాగణాధిపతయే నమః ... ఛత్రమచ్ఛాదయామి

చామరం వీచయామి ... నృత్యం దర్శయామి

గీతామాశ్రావయామి ... వాద్యం ఘోశాయామి ..

ఆశ్వానారోహయామి ... గాజానారోహయామి ..

శకటానారోహయామి ... ఆందోళికానారోహయామి ..

అని అక్షితలు వేయాలి

సమస్త రాజోపచార శక్త్యుపచార భక్త్యుపచార పూజాస్సమర్పయామి ...

అని నీళ్ళు అక్షితలు పళ్ళెంలో వదలాలి.

శ్రీ మహాగణపతి దేవతా స్సుప్రతస్సుప్రసన్నో వరదో భూత్వా వరదో భవతు ఏతత్ఫలం పరమేశ్వరార్పణమస్తు. ఉత్తరే శుభకర్మణ్యవిఘ్నమస్త్వితి భవంతో భ్రువంతు ఉత్తరే శుభకర్మణ్యవిఘ్నమస్తు.

శ్రీ మహాగణపతి ప్రసాదం శిరసా గృహ్ణామి

పసుపు గమపతి పూజాక్షతలు శిరసున ధరించాలి

శ్రీ మహాగణాధిపతయే నమః యథాస్థానం ప్రవేశయామి

శోభనార్థే క్షేమాయ పునరాగమనాయచ .. అని అక్షతలు వేసి నమస్కారం చేయాలి.

**ఇక్కడికి హరిద్రా గణపతి లేదా మహాగణపతి పూజ పూర్తయింది.**

## వరసిద్ధి వినాయకవ్రత ప్రారంభం ....

ఓం శ్రీ వరసిద్ధి వినాయకస్వామినే నమః ప్రాణప్రతిష్ఠాపాన ముహూర్త స్సుముహోర్తోస్తూ అని మట్టిగణపతి విగ్రహం దగ్గర అక్షతలు వేయాలి.

**స్వామిన్ సర్వజగన్నాథ యావత్పూజావసానకం**

**తావత్వం ప్రీతిభావేన బింబేస్మిన్ సన్నిధిం కురు!!**

**స్థిరోభవ వరదోభవ ప్రసీద ప్రసీద**

(అని వినాయకుడి విగ్రహం దగ్గర అక్షతలు, పూలు వేసి నమస్కరించాలి)

## షోడశోపచార పూజ ...

భవసంచిత పాపౌఘ విధ్వంసన విచక్షణం

విఘ్నాంధకార భాస్వంతం విఘ్నరాజమాహం భజే!!

ఏకదంతం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజం

పాశాంకుశధరం దేవం ధ్యాయేత్సిద్ధి వినాయకమ్!!

ఉత్తమం గణనాథస్య వ్రతం సంపత్కరం శుభం

భక్తాభీష్టప్రదం తస్మాత్ ధ్యాయేత్తం విఘ్ననాయకమ్!!

## ధ్యానం ...

ధ్యాయే ద్గజాననం దేవం తప్తకాంచన సన్నిభం

చతుర్భుజం మహాకాయం సర్వాభరణ భూషితమ్!!

ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినేనమః

ధ్యాయామి ధ్యానం సమర్పయామి

## ఆవాహనం ...

అత్రాగచ్ఛ జగద్వన్ద్య సురరాజార్చితేశ్వర

అనాథనాథ సర్వజ్ఞ గౌరీగర్భస్థసముద్భవ

ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినేనమః ఆవాహయామి

(అక్షతలు వేయాలి)

## ఆసనం ...

మౌక్తికై: పుష్యరాగైశ్చ నానారత్నై ర్విరాజితం

రత్న సింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్

ఓం శ్రీ వరసిద్ధి వినాయకస్వామినేనమః

ఆసనం సమర్పయామి (అక్షతలు లేదా పూలు వేయాలి)

## అర్ఘ్యం ...

గౌరీపుత్ర నమస్తేస్తు శంకరప్రియనందన

గృహాణార్ఘ్యం మయాదత్తం గన్ధపుష్పాక్షతైర్యుతమ్

ఓం శ్రీ వరసిద్ధి వినాయకస్వామినేనమః

అర్ఘ్యం సమర్పయామి (తమలపాకుతో స్వామిపైన నీళ్ళు చల్లాలి)

## పాద్యం ...

గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్టప్రదాయక

భాక్తాపాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన

ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినే నమః

పాద్యం సమర్పయామి **(మళ్ళీ కొంచెం నీటిని స్వామికి చూపించి స్వామి పాదాలముందుంచాలి)**

## ఆచమనీయం ...

అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ గణపూజిత

గృహాణాచమనందేవా తుభ్యందత్తం మయా ప్రభో

ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినేనమః

ఆచమనీయం సమర్పయామి (కొంచెం నీటిని స్వామిపై చల్లాలి)

## మధుపర్కం ...

దధిక్షీరసమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితమ్

మధుపర్కం గృహాణేదం గజవక్త్ర నమోస్తుతే

ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినేనమః

మధుపర్కం సమర్పయామి

(పత్తి, దూది)తో చేసిన పెద్ద వత్తుకి మధ్యమధ్యలో పసుపు, కుంకుమ పూసి

స్వామివారికి సమర్పించాలి)

## స్నానం ...

పంచామృతైర్దేవ గృహాన గణనాయక

అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణగణపూజిత

పంచామృత స్నానం సమర్పయామి

(తేనె, పెరుగు, నెయ్యి, పాలు, చెరుకురసం కలిపి స్వామి విగ్రహంపై చల్లాలి.

కొబ్బరికాయ కొట్టి ఆ నీటిని స్వామివారిపై చల్లాలి)

గంగాది సర్వతీర్థేభ్యః అహృతైరమలైర్జలై:

స్నానం కురుష్వభగవన్ ఉమాపుత్ర నమోస్తుతే

ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినేనమః
శుద్ధోదక స్నానం సమర్పయామి
(కొంచెం నీటిని స్వామిపై చల్లాలి)

**వస్త్రం ...**

రక్తవస్త్రద్వయంచారు దేవయోగ్యంచ మంగళం
శుభప్రద గృహాణత్వం లమ్బోదర హరాత్మజ
ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినేనమః
వస్త్రయుగ్మం సమర్పయామి (నూతన వస్త్రం లేదా పత్తికి పసుపు, కుంకుమ రాసి దాన్నే వస్త్రంగా సమర్పించాలి)

**యజ్ఞోపవీతం ...**

రాజితం బ్రహ్మసూత్రంచ కాంచనం చోత్తరీయకం
గృహాన దేవా సర్వజ్ఞ భక్తానామిష్టదాయక
ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినేనమః
యజ్ఞోపవీతం సమర్పయామి (దూదితో చేసిన పెద్ద వత్తుకి మధ్యమధ్యలో పసుపు, కుంకుమ పూసి స్వామివారికి సమర్పించాలి)

**గంధం ...**

చందనాగరు కర్పూర కస్తూరీ కుంకుమాన్వితం
విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్
ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినేనమః
గంధం సమర్పయామి (గంధం స్వామిపై చిలకరించాలి

## అక్షతలు ...

అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాం స్తండులాన్ శుభాన్

గృహాేన పరమానంద శంభుపుత్ర నమోస్తుతే

ఓం శ్రీ వరసిద్ధివినాయకస్వామినేనమః

అక్షతాన్ సమర్పయామి (కొన్ని అక్షతలు వేయాలి)

## పుష్పాలు ...

సుగన్ధాని చ పుష్పాణి జాతీకుంద ముఖాచి చ

ఏకవింశతి పత్రాణి, సంగృహాేణ నమోస్తుతే

ఓం వరసిద్ధివినాయకస్వామినేనమః

పుష్పాణి సమర్పయాని (స్వామిని పూలతో అలంకరించాలి, పూజించాలి)

## సింధూరం :

ఉద్యద్భాస్కర సంకాశం సంధ్యా వదఋణంప్రభో !

వీరాలంకరణం దివ్యం సింధూరం ప్రతిగృహ్యతాం !!

వరసిద్ధి వినాయకాయ, సింధూర భూషణం సమర్పయామి

## మాల్యం :

మాల్యాదీని సుగంధాని మాలత్యా దీనిపై ప్రభో !

మాయాహృతాని పుష్పాణి ప్రతిగృహ్ణీష్వ శాంకర !!

వరసిద్ధి వినాయకాయ, పుష్పమాల్యాని సమర్పయామి.

## నైవేద్యం ...

ఓం భూర్భువస్సువః తత్సవితువరేణ్యం

భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

సత్యం త్వర్తేన పరిషించామి

అని నైవేద్యం చుట్టూ నీళ్ళు తిప్పాలి.

అమృతమస్తు అని పసుపు గణపతి దగ్గర నీళ్ళు వదలాలి

అమృతోపస్తరణమసి అని నైవేద్యంపైన నీళ్ళు చల్లి

శ్రీ మహాగణాధిపతయే నమః నారికేళ సహిత కదళీఫల సహిత గుడోపహారం నివేదయామి అంటూ అయిదుసార్లు నైవేద్యాన్ని స్వామికి చేత్తో చూపించాలి.

ఓం ప్రాణాయస్వాహ

ఓం అపానాయస్వాహా

ఓం వ్యానాయస్వాహా

ఓం ఉదానాయస్వాహా

ఓం నమానాయ స్వాహా మధ్యే మధ్యే పానీయం సమర్పయామి

అని నీళ్ళు వదలాలి.

అమృతాపిధానమసి ... ఉత్తరాపోశనం సమర్పయామి ... హస్తౌ ప్రక్షాళయామి ... పాదౌ ప్రక్షాళయామి ... ముఖే శుద్ధాచమనీయం సమర్పయామి  అంటూ నీళ్ళు చల్లాలి

## అథ అంగపూజ ...

| | |
|---|---|
| గణేశాయ నమః | పాదౌ పూజయామి |
| ఏకదంతాయ నమః | గుల్ఫౌ పూజయామి |
| శూర్పకర్ణాయ నమః | జానునీ పూజయామి |
| విఘ్నరాజాయ నమః | జంఘౌ పూజయామి |
| ఆఖువాహనాయ నమః | ఊరూం పూజయామి |
| హేరంబాయ నమః | కటిం పూజయామి |
| లంబోదరాయ నమః | ఉదరం పూజయామి |
| గణనాథాయ నమః | నాభిం పూజయామి |
| గణేశాయ నమః | హృదయం పూజయామి |
| స్థూలకంఠాయ నమః | కంఠం పూజయామి |
| స్కందాగ్రజాయ నమః | స్కందౌ పూజయామి |
| పాశహస్తాయ నమః | హస్తౌ పూజయామి |
| గజవక్త్రాయ నమః | వక్త్రం పూజయామి |
| విఘ్నహంత్రే నమః | నేత్రే పూజయామి |
| శూర్పకర్ణాయ నమః | కర్ణౌ పూజయామి |
| ఫాలచంద్రాయ నమః | లలాటం పూజయామి |
| సర్వేశ్వరాయ నమః | శిరః పూజయామి |
| విఘ్నరాజాయ నమః | సర్వాణ్యంగాని పూజయామి |

## అథ ఏకవింశతి పత్ర పూజ (ఒకొక్క నామం చదువుతూ పత్రాలతో స్వామిని పూజించాలి)

| | |
|---|---|
| ఓం సుముఖాయ నమః | మాచీపత్రం పూజయామి |
| ఓం గణాధిపాయ నమః | బృహతీపత్రం పూజయామి (వాకుడు) |
| ఓం ఉమాపుత్రాయ నమః | బిల్వపత్రం పూజయామి (మారేడు) |
| ఓం గజాననాయ నమః | దుర్వాయుగ్మం పూజయామి (గరికె) |
| ఓం హరసూనవే నమః | దత్తూరపత్రం పూజయామి (ఉమ్మెత్త) |
| ఓం లంబోదరాయ నమః | బదరీపత్రం పూజయామి (రేగు) |
| ఓం గుహాగ్రజాయ నమః | అపామార్గపత్రం పూజయామి (ఉత్తరేణి) |
| ఓం గజకర్ణాయ నమః | వటపత్రం పూజయామి (మర్రి) |
| ఓం ఏకదంతాయ నమః | చూతపత్రం పూజయామి (మామిడి) |
| ఓం వికటాయ నమః | కరవీరపత్రం పూజయామి (గన్నేరు) |
| ఓం భిన్నదంతాయ నమః | విష్ణుక్రాంతపత్రం పూజయామి |
| ఓం వటవే నమః | దాడిమీపత్రం పూజయామి (దానిమ్మ) |
| ఓం సర్వేశ్వరాయ నమః | దేవదారుపత్రం పూజయామి |
| ఓం ఫాలచంద్రాయ నమః | మరువకపత్రం పూజయామి (మరువం) |
| ఓం హేరంబాయ నమః | సింధూవారపత్రం పూజయామి (వావిలి) |
| ఓం శూర్పకర్ణాయ నమః | జాజీపత్రం పూజయామి |
| ఓం సురాగ్రజాయ నమః | గండకీపత్రం పూజయామి |
| ఓం ఇభవక్త్రాయ నమః | శమీపత్రం పూజయామి (జమ్మి) |
| ఓం వినాయకాయ నమః | అశ్వత్థపత్రం పూజయామి (రావి) |
| ఓం సురసేవితాయ నమః | అర్జునపత్రం పూజయామి (మద్ది) |
| ఓం కపిలాయ నమః | అర్కపత్రం పూజయామి (తెల్లజిల్లేడు) |
| ఓం శ్రీ గణేశ్వరాయ నమః | ఏకవింశతిపత్రాణి పూజయామి |

## గణేశ అష్టోత్తర శతనామ స్తోత్రమ్

వినాయకో విఘ్నరాజో గౌరీపుత్రో గణేశ్వరః!

స్కందాగ్రజోవ్యయః పూతో దక్షో ధ్యక్షో ద్విజప్రియః 1

అగ్నిగర్వచ్ఛిదింద్రశ్రీప్రదో వాణీప్రదో వ్యయః

సర్వసిద్ధప్రదశ్శర్వతనయః శర్వరీప్రియః 2

సర్వాత్మకః సృష్టికర్తా దేవోనేకార్చితశ్శివః

శుద్ధో బుద్ధిప్రియశ్శాంతో బ్రహ్మచారీ గజాననః 3

ద్వైమాత్రేయో మునిస్తుత్యోభక్తవిఘ్న వినాశనః

ఏకాదంతశ్చతుర్బాహుశ్చతురశ్శక్తిసంయుతః 4

లబోదరశ్శూర్పకర్ణో హరర్బ్రహ్మ విదుత్తమః

కాలో గ్రహపతి: కామీ సోమసూర్యాగ్నిలోచనః 5

పాశాంకుశధరశ్చండో గణాతీతో నిరంజనః

ఆకల్మషస్స్వ యంసిద్ధస్సిద్ధార్చితపపదాంబుజః 6

బీజపూరఫలాసక్తో వరదశ్శాశ్వతః కృతీ

ద్విజప్రియో వీతభాయో గదీ చక్రీకుచాపధృత్ 7

శ్రీదోజ ఉత్పలకరః శ్రీపతి: స్తుతిహర్షితః

కులాద్రిభేత్తా జతిలః కలికల్మషనాశనః 8

చంద్రచూడామణి: కాంతః పాపహారీ సమాహితః

ఆశ్రితశ్రీకరస్సౌమ్యోభక్తవాంఛితదాయకః 9

శాంతః కైవల్యసుఖదస్సచ్చిదానందవిగ్రహః

జ్ఞానీ దయాయుతో దాంతో బ్రహ్మద్వేషవివర్జితః 10

ప్రమత్తదైత్యభయదః శ్రీకంఠో విబుధేశ్వరః

రమార్చితోవిధిర్నాగరాజయజ్ఞోపవీతవాన్ 11

స్థూలకంఠః స్వయంకర్తా సామఘోషప్రియః పరః
స్థూలతుండో గ్రణీర్ధీరో వాగీశస్సిద్ధిదాయకః 12
దూరవాబిల్వప్రియో వ్యక్తమూర్తిరద్భుతమూర్తిమాన్
శైలేంద్రతనుజోత్సంగఖేలనోత్సుకమానసః 13
స్వలావణ్యసుధాసారో జితమన్మథవిగ్రహః
సమస్తజగదాధారో మయీ మూషకవాహనః 14
హృష్టస్తుష్టః ప్రసన్నాత్మా సర్వసిద్ధిప్రదాయకః
అష్టోత్తరశతేనైవం నామ్నాం విఘ్నేశ్వరం విభుమ్ 15
తుష్టావ శంకరః పుత్రం త్రిపురం హంతుముత్యతః
యః పూజయేదనేనైవ భక్త్యా సిద్ధివినాయకమ్ 16
దూర్వాదళైర్బిల్వపత్రైః పుష్పైర్వా చందనాక్షతైః
సర్వాన్కామానవాప్నోతి సర్వవిఘ్నైః ప్రముచ్యతే 17

## అష్టోత్తర శతనామావళి

ఓం గజాననాయ నమః
ఓం గణాధ్యక్ష్యాయ నమః
ఓం విఘ్నరాజాయ నమః
ఓం వినాయకాయ నమః
ఓం ద్త్వైమాతురాయ నమః
ఓం ద్విముఖాయ నమః
ఓం ప్రముఖాయ నమః
ఓం సుముఖాయ నమః
ఓం కృతినే నమః

ఓం సుప్రదీపాయ నమః 10

ఓం సుఖ నిధయే నమః

ఓం సురాధ్యక్షాయ నమః

ఓం సురారిఘ్నాయ నమః

ఓం మహాగణపతయే నమః

ఓం మాన్యాయ నమః

ఓం మహా కాలాయ నమః

ఓం బలయ నమః

ఓం హేరంబాయ నమః

ఓం లంబ జఠరాయ నమః

ఓం హ్రస్వ గ్రీవాయ నమః 20

ఓం మహోదరాయ నమః

ఓం మదోత్కటాయ నమః

ఓం మహావీరాయ నమః

ఓం మంత్రిణే నమః

ఓం మంగళ స్వరాయ నమః

ఓం ప్రమదాయ నమః

ఓం ప్రథమాయ నమః

ఓం ప్రాజ్ఞాయ నమః

ఓం విఘ్న కర్త్రే నమః

ఓం విఘ్నహంత్రే నమః 30

ఓం విశ్వనేత్రే నమః

ఓం విరాట్పతయే నమః

ఓం శ్రీపతయే నమః

ఓం వాక్పతయే నమః

ఓం శృంగారిణే నమః

ఓం ఆశ్రిత వత్సలాయ నమః

ఓం శివప్రియాయ నమః

ఓం శీఘ్రకారిణే నమః

ఓం శాశ్వతాయ నమః

ఓం బలాయ నమః 40

ఓం బలోత్థితాయ నమః

ఓం భవాత్మజాయ నమః

ఓం పురాణ పురుషాయ నమః

ఓం పూష్ణే నమః

ఓం పుష్కరోత్షిప్త వారిణే నమః

ఓం అగ్రగణ్యాయ నమః

ఓం అగ్రపూజ్యాయ నమః

ఓం అగ్రగామినే నమః

ఓం  మంత్రకృతే నమః

ఓం చామీకర ప్రభాయ నమః 50

ఓం సర్వాయ నమః

ఓం సర్వోపాస్యాయ నమః

ఓం సర్వ కర్త్రే నమః

ఓం సర్వసిద్ధి ప్రదాయ నమః

ఓం సర్వనేత్రే నమః

ఓం సర్వసిద్ధయే నమః

ఓం పంచహస్తాయ నమః

ఓం పార్వతీనందనాయ నమః

ఓం ప్రభవే నమః

ఓం కుమార గురవే నమః 60

ఓం అక్షోభ్యాయ నమః

ఓం కుంజరాసుర భంజనాయ నమః

ఓం ప్రమోదాయ నమః

ఓం మోదకప్రియాయ నమః

ఓం కాంతిమతే మతే నమః

ఓం ధృతిమతే నమః

ఓం కామినే నమః

ఓం కపిత్థవన ప్రియాయ నమః

ఓం బ్రహ్మచారిణే నమః

ఓం బ్రహ్మరూపిణే నమః 70

ఓం బ్రహ్మవిద్యాది దానభువే నమః

ఓం జిష్ణవే నమః

ఓం విష్ణుప్రియాయ నమః

ఓం భక్త జీవితాయ నమః

ఓం జిత మన్మథాయ నమః

ఓం ఐశ్వర్యకారణాయ నమః

ఓం జ్యాయసే నమః

ఓం యక్షకిన్నెర సేవితాయ నమః

ఓం గంగా సుతాయ నమః

ఓం గణాధీశాయ నమః 80

ఓం గంభీర నినదాయ నమః

ఓం వటవే నమః

ఓం అభీష్ట వరదాయినే నమః

ఓం జ్యోతిషే నమః

ఓం భక్త నిథయే నమః

ఓం భావ గమ్యాయ నమః

ఓం మంగళ ప్రదాయ నమః

ఓం అవ్వక్తాయ నమః

ఓం అప్రాకృత పరాక్రమాయ నమః

ఓం సత్య ధర్మిణే నమః 90

ఓం సఖయే  నమః

ఓం సరసాంబు నిథయే నమః

ఓం మహేశాయ నమః

ఓం దివ్యాంగాయ నమః

ఓం మణికింకిణీ మేఖాలయ నమః

ఓం సమస్త దేవతా మూర్తయే నమః

ఓం సహిష్ణవే నమః

ఓం సతతోత్థితాయ నమః

ఓం విఘాత కారిణే నమః

ఓం విశ్వగ్దృశే నమః 100

ఓం విశ్వరక్షాకృతే నమః

ఓం కళ్యాణ గురవే నమః

ఓం ఉన్మత్త వేషాయ నమః

ఓం అపరాజితే నమః

ఓం సమస్త జగదాధారాయ నమః

ఓం సర్వైశ్వర్య ప్రదాయ నమః

ఓం ఆక్రాంత చిద చిత్ప్రభవే నమః

ఓం శ్రీ విఘ్నేశ్వరాయ నమః 108

## బిల్వం :

త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రంచ త్రియాయుషం !

త్రిజన్మ పాప సంహారం ఏకబిల్వం శివార్పణం !!

వరసిద్ధి వినాయకాయ, బిల్వపత్రం సమర్పయామి

## ధూపం ...

దశాంగం గుగ్గులోపేతం సుగంధి సుమనోహరమ్

ఉమాసుత నమస్తుభ్యం గృహాణవరదోభవ దూపమాఘ్రపయామి (అగరవత్తుల ధూపం స్వామికి చూపించాలి)

## దీపం ...

సాజ్యం త్రివర్తిసంయుక్తం వహ్నినాద్యోతితం మయా గృహాన మంగళం దీపం

ఈశపుత్ర నమోస్తుతే దీపం దర్శయామి (దీపాన్ని స్వామికి చూపించాలి)

## నైవేద్యం ...

మహానివేదన (పిండివంటలు, అన్నం, పానకం, వడపప్పు, కుడుములు, ఉండ్రాళ్లు, కొబ్బరికాయ, అరటిపండ్లు స్వామి ముందుంచాలి)

శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః

మహానైవేద్యం సమర్పయామి

ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం

భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

అని నైవేద్యంపై నీళ్ళు చల్లాలి

సత్యం త్వర్తేన పరిశించామి ... నైవేద్యం చుట్టూ నీళ్ళు తిప్పాలి

అమృతమస్తు ... స్వామి దగ్గర నీళ్ళు వదలాలి

అమృతోపస్తరణమసి ... అని నైవేద్యంపైన నీళ్ళు చల్లి ఈ కింది మంత్రాలు చదువుతూ అయిదుసార్లు చేత్తో నైవేద్యాన్ని స్వామికి చూపించాలి.

**ఓం ప్రాణాయస్వాహా ... ఓం అపానాయస్వాహా ... ఓం వ్యానాయస్వాహా ... ఓం ఉదానాయస్వాహా ... ఓం సమనాయ స్వాహా ... మధ్యే మధ్యే పానీయం సమర్పయామి** (స్వామి దగ్గర నీళ్ళు చల్లాలి)

అమృతాపిధానమసి ... ఉత్తరాపోశనం సమర్పయామి.

**హస్తౌ ప్రక్షాళయామి ... పాదౌ ప్రక్షాళయామి ... ముఖే శుద్ధాచమనీయం సమర్పయామి ...** అంటూ నీళ్ళు వదలాలి

## పానీయం :

మహాస్వాద్యమిదం దివ్యం పానీయంతే నిషేదితం !

మయాభాక్త్యా శివాపుత్ర గృహాణ గణనాయక !!

## తాంబూలం ...

పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం కర్పూర చూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహతామ్ తాంబూలం సమర్పయామి (తమలపాకులు, వక్క, పండు, దక్షిణతో కూడిన తాంబూలాన్ని వినాయకుడి విగ్రహం ముందు ఉంచాలి)

## నీరాజనం ...

(లేచి నిల్చుని ఈ మంత్రంతో హారతి ఇవ్వాలి)

ఘ్రుతవర్తి సహస్రైశ్చ కర్పూరశకలైస్తథా

నీరాజనం మయాదత్తం గృహానవరదోభవ

నీరాజనం సమర్పయామి (హారతి పాత్రపై కొంచెం నీళ్ళు వదిలి, కుంకుమ పెట్టి హారతిని కళ్ళకు అద్దుకోవాలి)

## మంత్రపుష్పం

(నిలుచుని చేతిలో పువ్వులు అక్షతలు తీసుకుని చదవాలి)

**తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి తన్నోదంతి: ప్రచోదయాత్**

**శ్రీ మహాగణాధిపతయే నమః ... మంత్రపుష్పం సమర్పయామి**

## ప్రదక్షిణ ...

యానికానిచ పాపాని జన్మాన్తరకృతానిచ!

తాని తాని ప్రణశ్యన్తి ప్రదక్షిణం పదేపదే!!

అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మామ!

తస్మాత్కారుణ్య భావేన రక్షరక్ష గణాదిప!!

అనేక ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి!!

(ప్రదక్షిణ చేసి సాష్టాంగ ప్రణామం చేయాలి)

ఆ తరువాత మళ్ళీ కూర్చుని కొన్ని అక్షితలు చేతిలోకి తీసుకోవాలి. కొంచెం నీటిని అక్షితలపై వేసుకుని ఈ శ్లోకం చెప్పుకోవాలి.

**మంత్రహీనం క్రియాహీనం శక్తిహీనం మహాప్రభో**

**యత్పూజితం మాయాదేవ పరిపూర్ణం తదస్తుతే**

అనయా ధ్యానమావాహనాది షోడశోపచార పూజయాచ, అష్టోత్తర నామర్చనయాచ, అవసర, మహా నివేదన యాచా భగవాన్ సర్వాత్మకః సర్వం శ్రీ మహాగణాధిపతి దేవతార్పణమస్తు.

శ్రీ మహాగణాధిపతి దేవతా సుప్రీతో సుప్రసన్నో వరదో భవతు ఏతత్ఫలం పరమేశ్వరార్పణమస్తు ... అంటూ అక్షతలనూ నీటినీ పళ్ళెంలో వదలాలి.

పూజాక్షతలు శిరసున ధరించాలి.

## వినాయకుని దండకము

శ్రీ పార్వతీపుత్ర లోకత్రయీస్తోత్ర, సత్పుణ్యచారిత్ర, భద్రేభవక్త్రా మహాకాయ, కాత్యాయనీనాథ సంజాత స్వామీ శివా సిద్ధివిఘ్నేశ, నీ పాదపద్మంబులన్, నీదు కంఠంబు నీబొజ్జ నీమోము నీ మౌళి బాలేందు ఖండంబు నీనాల్గు హస్తంబులు న్నీ కరాళంబు నీ పెద్ద వక్త్రంబు దంతంబు నీ పాద హస్తంబు లంబోదరంబున్ సదామూషికాశ్వంబు నీ మందహాసంబు నీ చిన్ని తొండంబు నీ గుజ్జు రూపంబు నీ శూర్పకర్ణంబు నీ నాగయజ్ఞోపవీతంబు నీ భవ్యరూపంబు దర్శించి హర్షించి సంప్రీతి మ్రొక్కంగ శ్రీగంధమున్ గుంకుమం బక్షతల్ జాజులున్ చంపకంబుల్ తగన్ నీ మొల్లలు న్మంచి చేమంతులున్ తెల్ల గన్నేరులున్ మంకెనల్ పొన్నలున్ పువ్వులున్మంచి దూర్వంబుళం దెచ్చి శాస్త్రోక్తరీతిన్ స్సమర్పించి పూజించి సాష్టాంగమున్ జేసి విఘ్నేశ్వరా నీకు టెంకాయ పొన్నంటి పండ్లున్ మరిస్మంచివౌ ఇక్షుఖండంబులన్ రేగుబండ్లప్పడాల్ వడల్ నేటి బూరెల్ మరిన్ గోధుమప్పంబుల్ న్వడల్ పున్గులన్ గారెలున్ చొక్కమౌ చల్మిడిన్ బెల్లమున్ తేనెయుం జున్ను బాలజ్యమున్నాను బియ్యంబు చామ్రంబు బిల్వంబు కుడుముల్ వడపప్పు

పానకంబున్ మేల్ బంగరున్ బళ్ళెమందుంచి నైవేద్యమునర్పించి నీరాజనంబున్ నమస్కారముల్జేసి విఘ్నేశ్వరా నిన్ను బూజింపకే యన్యదైవంబులన్ బ్రార్థన ల్చేయుటల్ కాంచనం బోల్లకే యున్మడా గోరుచందంబు గాదే! మహాదేవ యో భక్తమందార యో సుందరకార యో భాగ్య గంభీర యో దేవచూడామణీ లోకరక్షామణి బంధుచింతామణి స్వామి నిన్నెంచ నేనంత నీ దాస దాసాది దాసుండ శ్రీ దొంత రాజాన్వయుండ రామాభిధానుండ నన్నిప్పుడు చేపట్టి సుశ్రేయునిం జేసి శ్రీమంతుగన్ జూచి హృత్పద్మ సింహాసనారూఢతన్ నిల్చి కాపాడుటే కాదయ నిన్ గొల్చి ప్రార్థించు భాక్తాళికిన్ కొంగు బంగారమై కంటికిన్ రెప్పవై బుద్ధియున్ విద్యయున్ పాడియున్ బుత్రపౌత్రాభివృద్ధిన్ దగన్ గల్గగా జేసి పోషించు మంటిన్ గృపన్ గావుమంటిన్ మహాత్మా యివే వందనంబుల్ శ్రీగణేశా నమస్తే నమస్తే నమః

## శ్రీ వినాయక వ్రత కథ

వ్రతకథ చదివేవారు, పూజలో కూర్చున్నవాళ్ళు ముందు కొన్ని అక్షతలు చేతిలో ఉంచుకోవాలి. కథ పూర్తయిన తరువాత వాటిని శిరస్సుపై వేసుకోవాలి.

పూర్వం చంద్రవంశానికి చెందిన ధర్మరాజు జ్ఞాతుల వలన సిరిసంపదలన్నీ పోగొట్టుకున్నాడు. భార్యతోనూ, తమ్ములతోనూ వనవాసం చేస్తూ ఒకనాడు నైమిశారణ్యాకి  చేరుకున్నాడు. అక్కడ శౌనకాది ఋషులకు అనేక పురాణ రహస్యాలను బోధిస్తున్న సూతమహామునిని దర్శించి, నమస్కరించి "ఋషివర్యా! మేము రాజ్యాదికారాన్నీ, సమస్త వస్తు వాహనాలనూ పోగొట్టుకున్నాం. ఈ కష్టాలన్నీ తీరి, పూర్వవైభం పొందేలా ఏదైనా సులభమైన వ్రతాన్ని చెప్పండి'' అని ప్రార్థించాడు. అప్పుడు సూతుడు ధర్మరాజుకు ... వినాయకవ్రతం చేస్తే కష్టాలు తొలగిపోయి, సమస్త సౌఖ్యాలు కలుగుతాయంటూ ఇలా చెప్పసాగాడు. "ఒకసారి కుమారస్వామి పరమశివుణ్ణి దర్శించి తండ్రీ! మానవులు ఏ వ్రతం చేయడం వలన వంశవృద్ధిని

పొంది, సమస్త కోరికలూ తీరి, సకల శుభాలనూ విజయాలనూ, వైభావాలనూ పొందగలుగుతారో అటువంటి వ్రతాన్ని చెప్పండి అని కోరాడు. అందుకు శివుడు 'నాయనా! సర్వసంపత్కరము, ఉత్తమము, ఆయుష్కామ్యార్థ సిద్ధిప్రదమూ అయిన వినాయక వ్రతమనేదొకటుంది. దీన్ని భాద్రపద శుద్ధ చవితినాడు ఆచరించాలి. ఆ రోజు ఉదయమే నిద్రలేచి స్నానం చేసి, నిత్యకర్మలు నెరవేర్చుకుని తమ శక్తి మేరకు బంగారంతోగానీ, వెండితోగానీ లేదా మట్టితోగానీ విఘ్నేశ్వరుడి బొమ్మను చేసి, తమ ఇంటికి ఉత్తర దిక్కులో బియ్యాన్ని పోసి మండపాన్ని నిర్మించి, అష్టదళ పద్మాన్ని ఏర్పరచాలి. అందులో గణేశుణి ప్రతిమని ప్రతిష్టించాలి. అనంతరం శ్వేతగంధాక్షతలు, పుష్పాలు, పత్రాలతో పూజించి, ధూపదీపాలను, వెలగ, నేరేడు మొదలైన ఫలములను రకమునకు ఇరవై ఒకటి చొప్పున నివేదించాలి. నృత్య, గీత, వాద్య, పురాణ పఠనాదులతో పూజను ముగించి యథాశక్తి వేదవిదులైన బ్రాహ్మణులకి దక్షిణ, తాంబూలాదులు ఇవ్వాలి. బంధుజనంతో కలిసి భక్ష్య భోజ్యాదులతో చోజనం చేయాలి. మరునాడు ఉదయం స్నానసంధ్యలు పూర్తిచేసుకుని గణపతికి పునఃపూజ చేయాలి. విప్రులను దక్షిణ తాంబూలాలతో తృప్తులను చేయాలి. ఈ విధంగా ఎవరైతే వినాయక వ్రతాన్ని చేస్తారో వాళ్ళకి గణపతి ప్రసాదం వలన సకల కార్యాలూ సిద్ధిస్తాయి. అన్ని వ్రతాల్లోకీ అత్యుత్తమైన ఈ వ్రతం త్రిలోక ప్రసిద్ధమై దేవముని గంధర్వాదులందరిచేతా ఆచరింపబడింది' అని పరమశివుడు కుమారస్వామికి చెప్పాడు. కనుక ధర్మరాజా, నువ్వు కూడా ఈ వ్రతాన్ని ఆచరించినట్లయితే నీ శత్రువులను జయించి సమస్త సుఖాలనూ పొందుతావు. గతంలో విదర్భ యువరాణి దమయంతి ఈ వ్రతం చేయడం వల్లనే తాను ప్రేమించిన నలమహారాజును పెళ్లాడగలిగింది. శ్రీకృష్ణుడంతటివాడు ఈ వ్రతం చేయడం వల్లనే శమంతకమణితో బాటుగా జాంబవతీ సత్యభామలనే ఇద్దరు కన్యామణులను కూడా పొందగలిగాడు. ఆ కథ చెబుతాను విను' అంటూ ఇలా చెప్పసాగాడు.

పూర్వం గజముఖడయిన గజాసురుడు శివుడికోసం తపస్సు చేశాడు. అతని తపస్సుకు మెచ్చి పరమశివుడు ప్రత్యక్షమై వరం కోరుకోమన్నాడు. గజాసురుడు 'స్వామీ నువ్వు నా ఉదరమందే నివశించాలి' అని కోరాడు. దాంతో భక్తసులభుడైన శివుడు అతడి కుక్షియందు ఉండిపోయాడు. జగన్మాత పార్వతి భర్తను వెదుకుతూ ఆయన గజారుసుని కడుపులో ఉన్నాడని తెలుసుకుంది. ఆయన్ను దక్కించుకునే ఉపాయం కోసం శ్రీమహావిష్ణువును ప్రార్థించింది. శ్రీహరి బ్రహ్మాది దేవతలను పిలిపించి చర్చించాడు. గజాసుర సంహారానికి గంగిరెద్దు మేళమే తగినదని నిర్ణయించారు. నందీశ్వరున్ని గంగిరెద్దుగా అలంకరించారు. బ్రహ్మాది దేవతలందరూ తలకొక వాయిద్యాన్ని ధరించారు. మహావిష్ణువు చిరుగంటలు, సన్నాయిలు ధరించాడు. గజాసుర పురానికి వెళ్లి గంగిరెద్దును ఆడిస్తుండగా గజాసురుడు విని, వారిని పిలిపించి తన భవనం ఎదుట గంగిరెద్దును ఆడించమని కోరాడు. బ్రహ్మాది దేవతలు రసరమ్యంగా వాద్యాలను వాయిస్తుండగా జగన్నాటక సూత్రధారియైన హరి
చిత్రవిచిత్రంగా గంగిరెద్దును ఆడించాడు. గజాసురుడు పరమానందభరితుడై ఏమి కావాలో కొరుకోండి .... ఇస్తాను అని అన్నాడు. అంతట శ్రీహరి గజాసురున్ని సమీపించి 'ఇది శివుని వాహనమైన నంది, శివుణ్ణి కనుగొనడానికి వచ్చింది. శివుణ్ణి అప్పగించు'' అని కోరాడు. ఆ మాటలకు గజాసురుడు నివ్వెరపోయాడు. వచ్చినవాడు రాక్షసాంతకుడైన శ్రీహరి అని తెలుసుకున్నాడు. తనకు మరణం నిశ్చయమనుకున్నాడు. తన గర్భంలో ఉన్న పరమేశ్వరుణ్ణి ఉద్దేశించి 'స్వామీ నా శిరస్సును త్రిలోక పూజ్యముగా చేసి, నా శరీరాన్ని నువ్వు ధరించు' అని ప్రార్థించాడు. తన గర్భంలో ఉన్న శివుణ్ణి తీసుకోవచ్చునని విష్ణుమూర్తికి అంగీకారం తెలియజేశాడు. అంత శ్రీహరి నందిని ప్రేరేపించగా, నంది తన కొమ్ములతో గజాసురుని ఉదరాన్ని చీల్చాడు. బ్రహ్మాది దేవతలకు వీడ్కోలు చెప్పి శ్రీహరి వైకుంఠానికి వెళ్ళగా, శివుడు నందినెక్కి కైలసానికి వెళ్ళాడు.

## వినాయకోత్పత్తి

కైలాసంలో పార్వతి భర్త రాకను గురించి విని సంతోషించింది. స్వాగతం చెప్పేందుకు స్నానాలంకార ప్రయత్నంలో తనకై ఉంచిన నలుగుపిండితో పరధ్యానముగా ఒక ప్రతిమను చేసింది. అది చూడముచ్చటైన బాలుడుగా కనిపించింది. దానికి ప్రాణం పోయాలనిపించి, తన తండ్రి ద్వారా పొందిన మంత్రంతో ఆ ప్రతిమకు ప్రాణప్రతిష్ట చేసింది. ఆ దివ్యసుందరుని వాకిట్లో ఉంచి, ఎవరినీ లోనికి రానివ్వరాదని చెప్పి లోపలకు వెళ్ళింది.

కాసేపటికి శివుడు వచ్చాడు. వాకిట్లో ఉన్న బాలుడు పరమశివుణ్ణి అభ్యంతర మందిరంలోనికి పోనివ్వకుండా అడ్డుకున్నాడు. తన ఇంట్లో తనకే అవరోధమా అని శివుడు కోపంతో రగిలిపోయాడు. రౌద్రంతో ఆ బాలుని శిరచ్ఛేదం చేసి, లోపలికి వెళ్ళాడు. శివపార్వతులు సంభాషణల మధ్య ద్వారం దగ్గరి బాలుడి గురించి మాటలు దొర్లాయి. శివుడు తాను ఆ బాలుడి శిరస్సు వధించినట్లు తెలిపాడు. విషయం తెలుసుకున్న పార్వతి విలపించింది. శివుడు కూడా చింతించాడు. వెంటనే తనవద్దనున్న గజాసురుని శిరస్సును ఆ బాలుడి మొండేనికి అతికించి ఆ శిరస్సుకు శాశ్వతత్వాన్ని త్రిలోక పూజ్యతను కలిగించాడు. గణేశుడు గజాననుడై, శివపార్వతుల ముద్దులపట్టియైనాడు. ఆ తరువాత శివపార్వతులకు కుమారస్వామి జన్మించాడు.

## విఘ్నేశాదిపత్యం

ఒకనాడు దేవతలు, మునులు, మానవులు, పరమేశ్వరుని సేవించి విఘ్నములకు ఒక అధిపతిని ఇమ్మని కోరారు. గజాననుడు తాను జ్యేష్టుడను గనుక ఆధిపత్యం తనకు ఇమ్మని కోరాడు. గజాననుడు మరుగుజ్జువాడు, అనర్హుడు, అసమర్ధుడు

కాబట్టి ఆధిపత్యం తనకే ఇవ్వాలని కుమారస్వామి తండ్రిని వేడుకున్నాడు. అందుకు శివుడు తన కుమారులనుద్దేశించి 'మీ ఇరువురిలో ఎవరు ముల్లోకములలోని పవిత్ర నదులన్నింటిలో స్నానంచేసి ముందుగా నా వద్దకు వస్తారో వారికి ఈ ఆధిపత్యం లభిస్తుంద'ని చెప్పాడు. అంత కుమారస్వామి తన వాహనం నెమలిపై వెంటనే బయలుదేరాడు. గజాననుడు అచేతనుడయ్యాడు. మందగమనుడైన తాను తన వాహనం అయిన ఎలుకపై ముల్లోకాల్లోని నదులన్నింటిలో వేగంగా స్నానం చేసి రావడం కష్టసాధ్యమనీ తరుణోపాయం చెప్పమనీ తండ్రిని వేడుకున్నాడు. వినాయకుని బుద్ధి సూక్ష్మతకు మురిసిపోయిన శివుడు నారాయణ మంత్రాన్ని అనుగ్రహించాడు. నారములు అనగా జలములు, జలములన్నీ నారాయణుని ఆధీనములు. అంటే నారాయణ మంత్రం ఆధీనంలో ఉంటాయి. వినాయకుడు ఆ మంత్రం చదువుతూ తల్లిదండ్రుల చుట్టూ ప్రదక్షిణం చేయడం ప్రారంభించాడు. ఆ మంత్రం ప్రభావాన ప్రతి తీర్థంలోనూ కుమారస్వామి కన్నా ముందే వినాయకుడు ప్రత్యక్షం కావడం ప్రారంభించాడు. ఇలా మూడుకోట్ల యాభైలక్షల నదులలో వినాయకుడే ముందుగా స్నానమాచరించడం చూసి కుమారస్వామి ఆశ్చర్యపడి కైలసానికి వెళ్ళాడు. తండ్రి పక్కన ఉన్న గజాననున్ని చూసి, నమస్కరించి 'తండ్రీ, అన్నగారి మహిమ తెలియక ఆధిపత్యం అడిగాను, క్షమించండి. ఈ ఆదిపత్యం అన్నగారికే ఇవ్వండి' అని ప్రార్థించాడు.

## చంద్రుని పరిహాసం

అంత పరమేశ్వరుడు భాద్రపద శుద్ధ చవితినాడు గజాననునికి విఘ్నాదిపత్యం ఇచ్చాడు. ఆనాడు సర్వదేశస్థులు విఘ్నేశ్వరునికి కుడుములు, ఉండ్రాళ్ళు మొదలైన పిండివంటలు, టెంకాయలు, తేనె, అరటిపండ్లు, పానకం, వడపప్పు మొదలైనవి సమర్పించి పూజించగా విఘ్నేశ్వరుడు సంతుష్టుడై కొన్ని భక్షించి, కొన్ని

వాహనమునకిచ్చి, కొన్ని చేత ధరించి సూర్యాస్తమయ వేళకు కైలాసానికి వెళ్ళి తల్లిదండ్రులకు ప్రణామం చేయబోయాడు. ఉదరం భూమికానిన చేతులు భూమికానవు, చేతులు భూమికానిన ఉదరం భూమికానదు ఈ విధంగా ఇబ్బంది పడుతుండగా, శివుని శిరస్సులో ఉన్న చంద్రుడు వినాయకుడి అవస్థ చూసి నవ్వాడు. రాజదృష్టి సోకిన రాళ్ళు కూడా నుగ్గవుతాయి అన్నట్లు విఘ్నదేవుని ఉదరం పగిలి, లోపలున్న కుడుములన్నీ ఆ ప్రదేశంలో పడి వినాయకుడు మృతి చెందాడు. అది చూసి పార్వతీదేవి ఆగ్రహంతో చంద్రుని 'పాపాత్ముడా! నీ దృష్టి తగిలి నా కుమారుడు మరణించాడు కాబట్టి నిన్ను చూసినవారు పాపాత్ములై నీలాపనిందలు పొందుదురుగాక' అని శపించింది.

**ఇప్పుడు ఒక కొబ్బరికాయ కొట్టి నీళ్ళు వినాయక విగ్రహంపై చల్లాలి.**

## ఋషిపత్నులకు నీలాపనిందలు

ఆ సమయంలో సప్తమహర్షులు యజ్ఞం చేస్తూ తమ భార్యలతో అగ్నిప్రదక్షిణం చేస్తున్నారు. అగ్నిదేవుడు ఋషిపత్నులను మోహించి శాపభయంతో ఆశక్తుడై క్షీణించడం ప్రారంభించాడు. అగ్ని భ్యార్యయైన స్వాహాదేవి అది గ్రహించి అరుంధతి రూపము కాక, మిగిలిన ఋషిపత్నుల రూపం ధరించి పతిని సంతోషపెట్టేందుకు ప్రయత్నించింది. అగ్నిదేవునితో ఉన్నది తమ భార్యలేయని శంకించి, ఋషులు తమ భార్యలను విడనాడారు. ఋషిపత్నులు చంద్రుని చూడటం వల్లే వారికి ఈ నీలాపనింద కలిగింది. ఋషిపత్నులకు వచ్చిన ఆపదను దేవతలూ, మునులూ పరమేశ్వరునికి తెలుపగా, అతడు అగ్నిహోత్రుని భార్యయే ఋషిపత్నుల రూపం ధరించిందని చెప్పి ఋషులను సమాదానపరిచాడు. అప్పుడు బ్రహ్మ కైలాసానికి వచ్చి, మృతుడై పడియున్న విఘ్నేశ్వరుని బతికించాడు. అంత దేవాదులు 'పార్వతీ, నీ శాపంవల్ల ముల్లోకాలకూ కీడు వాటిల్లుతోంది. నీ శాపాన్ని

ఉపసంహరించుకో'మని ప్రార్థించారు. 'వినాయకచవితినాడు మాత్రమే చంద్రుని చూడరాదు' అని శాపాన్ని సడలించింది పార్వతీదేవి.

## శమంతకోపాఖ్యానం

ద్వాపరయుగంలో భాద్రపద శుద్ధ చవితినాటి రాత్రి క్షీరప్రియుడైన శ్రీకృష్ణుడు ఆకాశం వంక చూడకుండా గోశాలకు వెళ్లి పాలు పిదుకుతున్నాడు. అనుకోకుండా పాలలో చంద్రుని ప్రతిబింబాన్ని చూసి 'అయ్యో ... నాకు ఎలాంటి అపనింద రానున్నదో' అని అనుకున్నాడు. కొన్నాళ్ళకు సత్రాజిత్తు సూర్యుని వరంతో శమంతకమణిని సంపాదించి ద్వారకా పట్టణానికి శ్రీకృష్ణ దర్శనార్థమై వెళ్ళాడు. శ్రీకృష్ణుడు ఆ మణిని రాజుకి ఇవ్వవలసిందని దానితో రాజ్యాభివృద్ధి జరుగుతుందని అడగాడు, దానికి ఇంద్రాజిత్తు ఇంత మహిమ కలిగిన శమంతకమణిని ఇవ్వడానికి నిరాకరించాడు. తరువాత ఒకరోజు ఇంద్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడు ఆ మణిని ధరించి వేటకు వెళ్ళాడు. ఒక సింహం దానిని మాంసపు ఖండమని భావించి ప్రసేనుడిని సంహరించి మణిని తీసుకుని పోతుండగా ఒక భల్లూకం ఆ సింహాన్ని చంపి, మణిని తన కుమార్తె జాంబవతికి ఆడుకోవడానికి ఇచ్చాడు. మణికోసం శ్రీకృష్ణుడే తన తమ్ముడిని సంహరించాడని సత్రాజిత్తు పట్టణంలో చాటించాడు. అది విన్న శ్రీకృష్ణుడు చవితి చంద్రున్ని చూసిన దోష ఫలమే ఇది అనుకున్నాడు. దాన్ని పోగొట్టుకోవడానికి బంధుమిత్రసమేతుడై అడవికి వెళ్ళగా అక్కడ ఒకచోట ప్రసేనుని కళేబరం, సింహం కాలిజాడలు, ఎలుగుబంటి అడుగుజాడలు కనిపించాయి. ఆ దారినే వెళుతూ ఒక పర్వత గుహద్వారాన్ని చూసి శ్రీకృష్ణుడు తనవారందరినీ అక్కడే ఉండమని చెప్పి ఒక్కడే గుహ లోపలికి వెళ్లి ఉయ్యాలలో ఊగుతున్న మణిని చూశాడు దాన్ని తీసుకుని వెనుతిరుగుతుండగా ఉయ్యాలలో నిద్రిస్తున్న బాలిక ఏడవడం మొదలుపెట్టింది. అది చూసి, జాంబవంతుడు కృష్ణుడితో తలపడ్డాడు. ఇద్దరి మధ్యా ఇరవై ఎనిమిది రోజుల పాటు నిరవధికంగా యుద్ధం జరిగింది. బండరాళ్ళతో,

వృక్షాలతో, ముష్టిఘాతాలతో ఇరువురూ ఒకరిని ఒకరు గాయపరుచుకుంటున్నారు. జాంబవంతుడి తనను ఓడిస్తున్నది శ్రీరాముడే అని తెలుసుకుని దేవా త్రేతాయుగంలో నామీద వాత్సల్యంతో నువ్వు వరం కోరుకోమన్నావు. నీతో ద్వంద్వయుద్ధం చేయాలని కోరుకున్నాను. అప్పట్నుంచీ మీ నామస్మరణే చేస్తూ యుగాలు గడిపాను. ఇన్నాళ్ళకు నా కోరిక నెరవేరింది' అంటూ ప్రార్థించగా శ్రీకృష్ణుడు 'శమంతకమణిని అపహరించినట్లు నాపై ఆరోపణ వచ్చింది. మణికోసం ఇలా వచ్చాను. ఇవ్వ'మని  కోరాడు. జాంబవంతుడు శ్రీకృష్ణునికి మణితోపాటు తన కూతురు జాంబవతిని కానుకగా ఇచ్చాడు. పట్టణానికి తిరిగి వచ్చిన శ్రీకృష్ణుడు సత్రాజిత్తును రప్పించి పిన్నపెద్దలను ఒకచోట చేర్చి యావత్ వృత్తాంతాన్ని తెలియజేశాడు. శమంతకమణిని సత్రాజిత్తుకి తిరిగి ఇచ్చేశాడు. దాంతో సత్రాజిత్తు పశ్చాత్తాపంతో అయ్యో లేనిపోని నిందమోపి తప్పు చేశానని విచారించి, మణితోపాటు తన కుమార్తె అయిన సత్యభామను భార్యగా స్వీకరించమని శ్రీకృష్ణుడిని వేడుకున్నాడు. శ్రీకృష్ణుడు ఒక శుభముహూర్తాన జాంబవతీ, సత్యభామలను భార్యలుగా పొందాడు. దేవాదులు, మునులు కృష్ణుణ్ణి స్తుతించి 'మీరు సమర్థులు కనుక నీలాపనింద బాపుకున్నారు, మా పరిస్థితి ఏమిటి?' అని అడగగా అంతట శ్రీ కృష్ణుడు భాద్రపద శుద్ధ చతుర్థినాడు ప్రమాదవశాత్తు చంద్రుణ్ణి చూసినవాళ్ళు గణపతిని పూజించి,

ఈ శమంతకమణి కథను విని, అక్షతలు తలపై చల్లుకుంటే నీలాపనిందలు పొందరు అని తెలియజేశాడు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థినాడు దేవతలూ, మహర్షులూ, మానవులూ తమతమ శక్తికొలదీ గణపతిని పూజించ అభీష్టసిద్ధి పొందుతూ సుఖసంతోషాలతో ఉన్నారు.

## విఘ్నేశ్వరుని మంగళ హారతులు

శ్రీ శంభుతనయునకు సిద్ధిగణనాథయనకు వాసిగల దేవతా వంద్యునకును –

ఆనరస విద్యలకు ఆదిగురువైనట్టి భూసురోత్తమ లొకపోజ్యునకును –

**జయ మంగళం !!**

నేరేడు మారేడు నెలవంక మామిడి దుర్వార చెంగల్వ ఉత్తరేణు వేరువేరుగా దెచ్చి

పేడ్కతోబూజింతు పర్వమున దేవగణపతికి నిపుడు **జయ మంగళం !!**

సుస్థిరముగా భాద్రపద శుద్ధచవితియందు పొసగ సజ్జనులచే పూజ గొనుచు శశి

జూడరాదన్న జేకొంటి నొక వ్రతము పర్వమున దేవగణపతికి నిపుడు

**జయ మంగళం !!**

ఓ బొజ్జ గణపయ్య నీ బంటు నేనయ్య ఉండ్రాళ్ళమీదికి దండు పంపు! కమ్మని నెయ్యియును కడయ ముద్దపప్పును బొజ్జవిరుగగ దినుచు పొరలుకొనుచు

**జయ మంగళం !!**

వెండి పళ్ళెములోన వేయివేయి ముత్యాలు కొండలుగ నీలములు కలయబోసి మెండగను హారమూ మెడనిండ వేసుకొని దండిగా నీకిత్తు ధవళారతి

**జయ మంగళం !!**

పువ్వులను నిను గొల్తు గందాల నిను గొల్తు కస్తూరిని ! ఎప్పుడు నిను గొల్తు

ఏకచిత్తమ్మున పర్వమున దేవగణపతి నిపుడు **జయ మంగళం !!**

ఏకాదంతంబున ఎల్లగజవదనంబు బాగైన తొండంబు వలపు కదపు !

జోకయిన మూషికము పరుగునెక్కాడుచు భవ్యుడగు దేవగణపతికి నిపుడు

**జయ మంగళం !!**

మంగళము మార్తాండతేజునకు మంగళము సర్వజ్ఞవందితునకు !

మంగళము ముల్లోకా మహితసంచారనకు మంగళము దేవగణపతికి నిపుడు

జయ మంగళం నిత్య శుభమంగళం !!

## ఉద్వాసన మంత్రము :

యజ్ఞేన యజ్ఞమయజంత దేవాస్తాని ధర్మాణి ప్రధమాన్యాసన్ !

తేహనాకంమహిమానస్సచంతే యాత్ర పూర్వేసాధ్యాస్సంతిదేవాః !!

**సర్వేజనాః సుఖినోభవంతు**